తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 25-03-2024 | పేజీల్-12


## టెన్త్ పరీక్ష విధుల్లో నిర్లక్ష్యం..
## ఆరుగురు సస్పెండ్

టెన్త్ పరీక్ష విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తేలిన ఆరుగురు అధికారులను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ శనివారం సస్పెండ్ చేసింది. సస్పెండ్ అయిన అధికారులలో, హైదరాబాద్‌కు చెందిన ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి, చీఫ్ సూపరింటెండెంట్, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఒక కస్టోడియన్ ఉన్నారు. వీరు ఎస్ఎస్‌సీ మ్యాథ్స్ పేపర్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించారు. ఏమి జరిగిందనేది అస్పష్టంగా ఉన్నప్పటికీ, కొన్ని కేంద్రాలలో, పూర్తి ఆన్సర్ బుక్‌లెట్‌ను విద్యార్థులకు అందించకపోవడం కొంత గందరగోళానికి దారితీసిందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. మొత్తం 4,93,652 మంది విద్యార్థులు పరీక్షకు

మిగతా 2లో..

## టీబీ వ్యాక్సిన్‌పై భారత్ బయోటెక్ క్లినికల్ ట్రయల్స్ మొదలు

హైదరాబాద్ బేస్డ్ ప్రముఖ ఫార్మా కంపెనీ భారత్ బయోటెక్ టీబీ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్ మొదలుపెట్టింది. క్షయవ్యాధి నివారణకు ఉద్దేశించబడినివ్యాక్సిన్ పెద్దలపై క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించినట్లు తెలిపింది. ఈ వ్యాక్సిన్ రెండు ప్రయోజనాల కోసం అభివృద్ధి చేస్తున్నారు. నవజాత శిశువులకు (బాసిల్లస్ కాల్మెట్ గ్యురిన్) కంటే ఎక్కువ ప్రభావవంతమైనదిగా, ఎక్కువ కాలం ప్రభావం చూపించే విధంగా, రెండోది యుక్తవయ-స్కుల్లో టీబీ నివారణ కోసం తయారు చేస్తున్నారు. స్పానిష్ బయోఫార్మాస్యూటికల్ కంపెనీ బయోఫ్యాబ్రి సహకారంతో భారత్ బయోటెక్ ఈ ట్రయల్స్ నిర్వహిస్తోంది. ట్రయల్స్ ద్వారా సేఫ్టీ, ఇమ్యునోజెనిసిటీని అంచనా వేయనున్నారు. 2025లో దీనిని తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రపంచంలోనే భారత్‌లో 28 శాతం టీబీ కేసులు ఉన్నాయి, దీనిని ఎదుర్కొనేందుకు ఇది పెద్ద ముందడుగు. %టీబీ% అనేది ప్రపంచంలోని ప్రధాన అంటువ్యాధి కారణాలలో ఒకటిగా ఉంది. భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ, క్షయవ్యాధికి వ్యతిరేకంగా మరింత ప్రభావవంతమైన వ్యాక్సిన్ కోసం మా అన్వేషణ నేడు భారతదేశంలో క్లినికల్ ట్రయల్స్‌తో పెద్ద ప్రోత్సాహాన్ని పొందిందని, పెద్దలు మరియు కౌమారదశలో వ్యాధిని నివారించడానికి %టీబీ% వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయాలనే మా లక్ష్యానికి ఈ రోజు ఒక పెద్ద అడుగు పడిందని అన్నారు.






### మన సీఎంకు.. మంత్రులకు రైతులను ఓదార్చే

# ఓపిక లేదు..!

### 6 గ్యారంటీలలో రైతులకు ఒక హామీ కూడా నెరవేర్చలేదు
### ఎలక్షన్ సమయంలో అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్

అధికారంలోకి వచ్చాక రైతులకు మొండి చేయి
ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి
రైతుల కండ్లలో కన్నీళ్లు చూడాల్సి వస్తున్నది
ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే
ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు విమర్శలు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు రైతులను ఓదార్చే ఓపిక లేదని ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు సంచలన వ్యాక్యలు చేశారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండల చింతబావి తండాలో ఎండిపోయిన పంట పొలాలను హరీష్ రావు, కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయకర్ రావు, సత్యవతి రాథోడ్,

మిగతా 2లో..




## తెలంగాణలో బీజేపీ సానుకూల వాతావరణం

అద్భుతమైన పలితాలు సాధిస్తాం
రాహుల్ ఎప్పటికీ ప్రధాని కాలేరు
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంజరిగింది. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వచ్ఛందంగా బీజేపీ కార్యక్రమాలు వస్తున్నారు మోడీ ప్రధాని కావాలని అంటున్నారు కేంద్ర పథకాల తో ప్రజల్లోకి వెళ్ళాలన్నారు. తెలంగాణలో బీజేపీ సానుకూల వాతావరణం ఉంది%కా% అద్భుతమైన పలితాలు సాధిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిన, డబ్బులు ఖర్చు పెట్టిన డబుల్ డిజిట్ సీట్లు బీజేపీ కే వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ ను కలవాలి% ఏ పోలింగ్ బూత్ కు ఆ పోలింగ్ బూత్ వారీగా కార్యచరణ రూపొందించుకోవాలి%కా% ప్రతి పోలిన్ బూత్ గెలవాలని, ప్రతి బూత్ కి ఒక ముఖ్య నేతను సమన్వయ కర్తగా నియమించాలి.. నేను కూడా ఒక పోలింగ్ బూత్ కు కో ఆర్డినేటర్ గా ఉన్నానన్నారు. ఇక్కడి 17 సీట్లు గెలిస్తే నే

మిగతా 2లో..

## టెన్త్ పరీక్ష విధుల్లో నిర్లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి..

హాజరు కాగా 4,95,293 మంది 99.67% హాజరు నమోదు చేసుకున్నారు. ప్రైవేట్ అభ్యర్థుల్లో 87.35% హాజరు నమోదు కాగా, 5,301 మంది పరీక్షలకు హాజరయ్యారు.ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు విద్యార్థులకు నాలుగు పరీక్షలు పూర్తయ్యాయి, తదుపరి షెడ్యూల్ పరీక్ష సైన్స్.

## బీజేపీలో చేరిన పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్

లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌కి వరస షాకులు తగులుతున్నాయి. కీలక నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. తాజాగా మరోసారి కాంగ్రెస్‌కి బిగ్ షాక్ తగిలింది.ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఎంపీ నవీన్ జిందాల్ హస్తాన్ని వీడారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం బీజేపీలో చేరారు. ఆయన గతంలో హర్యానా కురుక్షేత్ర నుంచి కాంగ్రెస్ తరుపున ఎంపీగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు ఆయన బీజేపీలో చేరడం గమనార్హం. "నేను కురుక్షేత్ర నుండి పార్లమెంటులో 10 సంవత్సరాలు ఎంపీగా కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం



వహించాను. కాంగ్రెస్ నాయకత్వానికి మరియు అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ధన్యవాదాలు. ఈ రోజు నేను కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను" అని కాంగ్రెస్‌ని, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేని ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాజీనామా ప్రకటన చేసిన కొన్ని గంటలకే న్యూఢిల్లీలో బీజేపీలో చేరారు. "ఈ రోజు నా జీవితంతో చాలా ముఖ్యమైన రోజు. ఈ రోజు నేను బీజేపీలో చేరినందుకు గర్వపడుతున్నాను. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశానికి సేవ చేయగలుగుతున్నారు. ప్రధాని కలల 'విక్షిత్ భారత్'కి నేను సహకరించాలని అనుకుంటున్నాను." అని బీజేపీలో చేరిన తర్వాత నవీన్ జిందాల్ అన్నారు. మరోవైపు లోక్ సభ ఎన్నికల ముందు బీజేపీలోకి వలసలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు ప్రతిపక్ష పార్టీల నుంచి బీజేపీకిలో చేరుతున్నారు. తాజాగా భారత వాయుసేన మాజీ చీఫ్ ఆర్కేఎస్ భదౌరియా ఆదివారం బీజేపీలోకి చేరారు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, బీజేపీ ప్రధాని కార్యదర్శి వినోద్ తావ్డే సమక్షంలో పార్టీలో చేశారు. భారతదేశ వైమానిక(ఐఏఎఫ్)లో భదౌరియాలో సుదీర్ఘ సేవలందించారని ఆయన కొనియాడరు. భదౌరియా దాదాపుగా 40 ఏళ్ల ఏఐఎఫ్‌లో సేవలందించారని, ప్రధాని నరేంద్రమోడీ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి సహకరించారని బీజేపీ నేత చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీలోకి ఆయన చేరిక ఆసక్తికరంగా మారింది. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భదౌరియా ఎన్నికల బరిలో నిలుస్తారని సమాచారం. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఉత్తర్ ప్రదేశ్ లోని పలు స్థానాలకు బీజేపీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. యూపీలోని ఏదో స్థానం నుంచి భదౌరియా ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి.

## ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో విషాదం

### మొబైల్ పేలి నలుగురు చిన్నారులు మృతి

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మొబైల్ ఫోన్ పేలిపోవడంతో మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగి మంచానికి అంటుకోవడంతో నలుగురు చిన్నారులు సారిక(12), నిహారిక(8), గోలు(6), కల్లు(5) తీవ్రగాయాల పాలయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. వారిని కాపాడేందుకు ప్రయత్నించిన తల్లిదండ్రులకు కూడా గాయాలయ్యాయి. తండ్రి జానీ(39) పరిస్థితి విషమంగా ఉంది. తల్లి బబిత(35)కు 60 శాతం గాయాలయ్యాయి. ఆమెను చికిత్స కోసం ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించారు.అసలేం జరిగిందంటే.. పల్లవపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పావలీ ఖాస్ రోడ్డులోని జనతా కాలనీలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న జానీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. జానీ వాస్తవానికి ముజఫర్‌నగర్‌లోని జనసత్ రోడ్‌లో ఉన్న సిఖేడా గ్రామానికి చెందినవాడు. అతను చాలా సంవత్సరాలుగా జనతా కాలనీలో అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. శనివారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో జానీ పిల్లలు నిహారిక, గోలు, కల్లు మంచంపై ఆడుకుంటున్నారు. ఓ చిన్నారి చేతిలో మొబైల్ ఫోన్ ఉంది. మొబైల్ ఛార్జ్ చేయబడుతోంది. పెద్ద కూతురు సారిక తన తల్లి బబితతో కలిసి మంచం దగ్గర కూర్చుంది. జానీ వంటగదిలో ఉన్నాడు. అప్పుడు మొబైల్ లీడ్, ఛార్జర్ సమీపంలోని సర్క్యూట్లో మంటలు చెలరేగాయి. మంటలు మంచం పరుపుకు చేరాయి, రెప్పపాటులో నిప్పురవ్వలు నిప్పులా మారాయి. మంచంపై కూర్చున్న పిల్లలు మంటల్లో చిక్కుకున్నారు. జానీ తన భార్య, పెద్ద కుమార్తెతో పాటు పిల్లలను రక్షించేందుకు ప్రయత్నించాడు. ఇందులో ముగ్గురూ కాలిపోయారు. క్షతగాత్రులందరినీ పల్లవపురంలోని ఫ్యూచర్ ప్లస్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో, బబితతో సహా నలుగురు పిల్లలను మెడికల్ కాలేజీకి రెఫర్ చేశారు. జానీకి కూడా గాయాలయ్యాయి. కానీ ప్రాణాలతో బయటపడ్డాడు. ఫ్యూచర్ ప్లస్ ఆసుపత్రిలోనే వీరికి మొదటి చికిత్స అందించారు. గోలు, నిహారిక అర్ధరాత్రి మృతి చెందారు. ఉదయం వైద్య కళాశాలలో చికిత్స పొందుతూ సారిక, కల్లు కూడా మృతి చెందారు.



## తెలంగాణలో బీజేపీ సానుకూల వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే 6 గ్యారంటీ లు అమలు అవుతాయని రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'రాహుల్ గాంధీ ఈ జన్మలో ప్రధాని కాదు%ా%. 6 గ్యారంటీ లు అమలు చేయలేమని రేవంత్ రెడ్డి చెప్పారు.. మోసం చేయాలని సీఎం చూస్తున్నారు ఈ ఎన్నికలు దేశానికి, దేశ భవిష్యత్ కు సంబందించిన ఎన్నికలు.. మన్మోహన్ సింగ్ 10 ఏళ్ల పాలన మోడీ 9 న్నర సంవత్సరాల పాలన పై ప్రజలకి వివరించాలి కాంగ్రెస్ చరిత్రనే అవినీతి.. సీఎం కొత్తగా అయ్యారని విడిచిపెట్టాల్సిన అవసరం లేదు..' అని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఈ జన్మలో ప్రధాని కాలేరని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కానీ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే తెలంగాణలో గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను రేవంత్ రెడ్డి మోసగిస్తున్నారని అన్నారు.

## మన సీఎంకు.. మంత్రులకు రైతులను ఓదార్చే

# ఓపిక లేదు..!

మొదటిపేజీ తరువాయి..

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో రైతులకు ఒక హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఎలక్షన్ సమయంలో అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక రైతులకు మొండి చేయి చూపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా పంట పొలాలు ఎండిపోయాయి, వడగండ్ల వానలు పడి పంట నష్టం తీవ్రంగా జరిగిందన్నారు.

మన రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు రైతులను ఓదార్చే ఓపిక లేదన్నారు.రాష్ట్రంలో 180 మంది రైతులు చనిపోయిన వారిని ఓదార్చలేని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపక్ష నాయకుల ఇండ్లలోకి పోయి పార్టీలను తెచ్చుకునే టైం ఉంది కానీ.. రైతులను ఓదార్చే సమయం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం తెరవాల్సింది కాంగ్రెస్ పార్టీ గేట్లు కాదు.. ప్రాజెక్టుల గేట్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. వంద రోజులు గడిచినా కూడా రైతుబంధు ఇవ్వని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎకరానికి 25వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతులకు 500 బోనస్ ఇస్తా అనే నమ్మబలికిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని తెలిపారు. రైతులకు 500 బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నుండి రైతులను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి మరియు మంత్రులు ఎండిపోయిన రైతుల పొలాల దగ్గరికి వెళ్లి పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతులకు కరెంటు, మంచినీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బక్క పలచని గిరిజన రైతులు నీరులేక తమ పంటలు ఎండుతుంటే చూడలేక మూడు నాలుగు బోర్లు వేసి లక్షల్లో డబ్బు ఖర్చు చేశారు. ఈ డబ్బులు మిత్తికి తెచ్చి పెట్టామని చెబుతుంటే నీరుండీ ఇవ్వలేని ఈ సర్కారును ఏమనాలి?' అని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆరు గ్యారెంటీలు దేవుడెరుగు, ఎన్నికల్లో రైతులకిచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన రైతుబంధు అమలు కాకపోగా, ఉన్న రైతుబంధు నేటికి రైతుల ఖాతాల్లో పడటం లేదని గిరిజన రైతులు చెప్పడం ఈ సర్కారు పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీకి అతీగతి లేదని, రైతుకూలీలకు ఇస్తామన్న రూ.2,500 పింఛను ఎటుపోయిందని ప్రశ్నించారు.సాగునీరు అందక ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బోర్లు వేసి, పంటలు ఎండి అప్పుల పాలై ఆత్మైస్థైర్యాన్ని కోల్పోయిన రైతులకు ఈ నష్ట పరిహారంతో కొంతైనా ఓదార్పు ఉంటుందని తెలిపారు. రూ.లక్షలు ఖర్చు పెట్టి బోర్లు వేసినా ఫలితం లేకపోవటంతో ఎండిన పంటచేనులో పశువులను మేపుతున్నారని గుర్తుచేశారు. పదేండ్లుగా కానరాని బోరుబండ్లు, పూడిక కేన్లు గ్రామాల్లో దర్శనమిస్తున్నాయని, మోటర్లు కాలుతున్నాయని తెలిపారు. యాసంగి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్, ఎండిన పంటకు నష్ట పరిహారం, రూ.2 లక్షల రుణమాఫీ, రైతుబంధు పూర్తిగా అమలు చేస్తేనే కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగాలని అన్నారు. రైతుహామీలు అమలు చేయకపోతే, పంట నష్టం అందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియేట్‌కు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లోపే ఈ హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు.



## కారు దిగి కమలంకు జై కొట్టిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు

- ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో 300 మంది కార్యకర్తలు చేరిక
- కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కమలం వైపు యువత అడుగులు
- దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటిన ఘనత మోదీ దే
- అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న ప్రజలు - జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్



**జహీరాబాద్, మార్చ్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** అధికార పార్టీకి భారీ షాక్ తగిలింది. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేరికలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో వివిధ పార్టీల నుంచి బిజెపిలోకి వలస బాట పట్టారు. తాజాగా న్యాల్కల్ మండల కేంద్రంలో కారు దిగి కమలం కు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జై కొట్టారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాండు రంగారెడ్డి, పాండు రంగారావ్ పాటిల్, బస్వరాజు పాటిల్, మల్లప్ప పటేల్, వెంకట్ రావు పాటిల్, బాల్ బీం పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, సిద్దారెడ్డి, శివ శనప్ప పాటిల్ లు ఎంపీ బీ బీ పాటిల్ సమక్షంలో చేరారు. వారితో పాటు 300 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి మాట్లాడుతూ జహీరాబాద్ గడ్డపైన కమలం జెండాను ఎగరవేసి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్న నరేంద్ర మోడీకి జహీరాబాద్ పార్లమెంట్ సీటును గిఫ్ట్ గా ఇద్దామని అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం ప్రగతి పథంలో తీసుకువెళ్లామని, కేంద్రం నుంచి వేలకోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి వెనుకబడిన ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. తమ పర్యటనలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమను స్వాగతిస్తూ బృందం పడుతున్నారని జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ఈసారి జహీరాబాద్ లో ఎంపీగా గెలుస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు. యావత్ ప్రపంచం మోడీ వైపు చూస్తుందని, భారతదేశ ఖ్యాతిని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ నలుమూలల చాటారని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్, మండల ఇంఛార్జి నవ్ బాద్ జగన్, రాహుల్, శ్రీకాంత్ పాటిల్, ఉషాల్ రామ్, సతీష్ గుప్త, ఎక్ నాథ్ పాటిల్, ప్రభాకర్ చారీ, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, వీరన్న పాటిల్, జనార్ధన్ రెడ్డి, అశోక్, సుధాకర్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# కార్ చోడో.. హాత్ మిలావ్..!

- కారు దిగిన ఖాజా అహ్మద్ ఇద్రిస్
- కాంగ్రెస్ గూటికి ఫరుక్ నగర్ బీఆర్ఎస్ ఎంపీపీ
- "ఎంపీపీ ఇధ్రిస్" కు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన "ఎమ్మెల్యే శంకర్"



**కొత్తూరు మార్చి 24 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఫరూక్ నగర్ మండల ఎంపీపీ ఖాజా అహ్మద్ ఇద్రిస్ ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో ఇద్రిస్ తోపాటు ఆయన వెంట వచ్చిన సుమారు 100 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇద్రిస్ పార్టీలో చేరికతో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు జెడ్పిటిసిలు పి. వెంకట్రాంరెడ్డి, విశాల శ్రావణ్ రెడ్డిలు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. తాజాగా మరో ఎంపీపీ కూడా పార్టీలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో బాగా బలం పుంజుకుంటుంది. అంతేకాదు మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కూడా లాభం చేకూరి అంశంగా మారింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నల్ల సంజీవరెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చ్ మార్చ్ 24(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డిని నియమించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి,టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి,డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గౌరవ చల్లా నర్సింహ్మారెడ్డి కి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి గౌరవ వి జగదీశ్వర్ గౌడ్ కి తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన నల్ల సంజీవ రెడ్డి.

## నూతనంగా బాధ్యతలు చేపడుతున్న పిషరీస్ సొసైటీ చైర్మన్

- సాయి కుమార్‌కు మాజీ సర్పంచ్ శ్రీశైలం శాలుతో ఘన స్వాగతం

**(ప్రజా జ్యోతి మార్చ్24/ తలకొండపల్లి)** నూతనం గా బాధ్యతలు స్వీకరిస్తున్న తెలంగాణ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను ఆదివారం నాడు హైదరాబాద్ లో వారి నివాసంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం అంబటి బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు



## ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

- జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్




**శేరిలింగంపల్లి,మార్చ్ 24(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి.శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ లో చేరిన 300 మంది బీఆర్ఎస్,బీజేపీ కార్యకర్తలు,కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు హనీఫ్,హమీద్ కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీ గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్,ఎండియాకూబ్, నాగేష్, ఎం.శ్రీనివాస్,కే.ప్రశాంత్, సిహెచ్ రణధీర్, గౌతమ్, అరుణ్ కుమార్, వంశీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మహిళలు శ్రావణి, పార్వతి, కవిత. ఆదివారం బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.పదేళ్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేస్తుందని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటానని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటాం అని,ప్రతి కార్యకర్త అండగా ఉంటాం అని,అభివృదే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతం అని అన్నారు. డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ. బీఆర్ఎస్,బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు.మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటా,జీవితాంతం ప్రజా సేవకె అంకితం చేసాం, పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు,రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా అందిద్దాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు నాయకులు డీసీసీ అధ్యక్షులు.చల్లా నర్సింహారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు. డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు కోసం కష్టపడి పని చేయాలి

– బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

– బిజెపిలో చేరిన షాద్ నగర్ నేత “పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి”

– మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని డీకే అరుణ తదితరుల హాజరు

– నరేంద్ర మోడీని మళ్లీ ప్రధానిని చేయడమే లక్ష్యం

– షాద్‌నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





**కొత్తూరు మార్చి 24 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ప్రధానమంత్రి మోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేసేందుకు కార్యకర్తలు, నాయకులు ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని డీకే అరుణ సమక్షంలో బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400కు పైగా పార్లమెంటు సీట్లను సాధించి దేశవ్యాప్తంగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ప్రతి గ్రామం ప్రతి పట్టణం ప్రతి మండలం జిల్లా ఇలా అన్ని ప్రాంతాల్లో కాషాయ జెండా రెపరెపలాడేలా చూసుకోవాలని సూచించారు. షాద్ నగర్ అసెంబ్లీలో బిజెపి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లను సాధించాలని విష్ణువర్ధన్ రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, డీకే అరుణ తదితరులు విష్ణువర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

**మోడీని ప్రధాని చేయడమే లక్ష్యం**

మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడమే తన లక్ష్యమని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరిన సందర్భంగా ఆయన “నేడు ప్రతినిధి”తో మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి పెద్ద ఎత్తున ఓట్లను సాధిస్తామని అన్నారు. పార్టీలోకి తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందని, పార్టీలో తనకు ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థిని డీకే అరుణ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను పార్టీకి కంకణ బద్ధుడనై పనిచేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో డీకే అరుణ గెలుపు కోసం సర్వశక్తులను వడ్డుతానని విష్ణువర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## కేంద్రంలో మరోమారు మోడీ

# ప్రభుత్వం రావాలంటే బిజెపి పార్టీకి ఓటు వేయాలి

– మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్

– ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపుంచకోవాలి

– పార్టీ శ్రేణులకు మాధవరం కాంతారావు పిలుపు



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా భారతీ-య జనతా పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున బీజేపీలోకి వలసలు ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో అసెంబ్లీ కార్యాలయంలో ఆదివారం కూకట్ పల్లి అసెంబ్లీ ఫేతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భగవంత్ రెడ్డి పెద్ద ఎత్తున వారి అనుచరులతో మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీజేపీ పోలింగ్ బూత్ సమావేశంలో కాంతారావు మాట్లాడు తూ భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని, ఈసారి మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పోలింగ్ బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, ఇంటింటికీ గడప గడపకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి దేశానికి మరోసారి మోదీ నాయకత్వ అవసరాన్ని వివరించాలని బూత్ అధ్యక్షులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రదీప్ రావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు సురేందర్, సోమశేఖర్, వినోద్, రాము, అనీల్, సంతోష్, వచన్, అర్జున్, సూరిబాబు, సత్యనారాయణ, జగదీష్, చందు, ప్రవీణ్, జ్యోతి, లహరి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసే

# ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సముచిత న్యాయం

– కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకుడికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం గౌరవం ఉంటాయని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకుని ఇతర పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలను సైతం కలుపుకుని పార్టీ పటిష్ఠానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ కు చెందిన మహిళా నాయకురాలు నాగమణి ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ కి చెందిన గంగా శివకుమారి ప్రధాన కార్యదర్శి, పుష్పారాణి, సంధ్య మరియు వారి అనుచరులు 30 మంది మహిళలు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శహబండి రమేష్ సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ కు చెందిన సుమారు వందమంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బండిరమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఏ పార్టీకి లేని విధంగా 136 సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీలో పని చేయడం ప్రతి కార్యకర్త అదృష్టంగా భావించాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల కలయిక అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు అభినందనీయుల న్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ ఆరు గ్యారెంటీల్లోనూ మహిళలకు పెద్దపీట వేసేలా పథకాల రూపకల్పన జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాటి ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు సీటును మొదటిసారిగా ఓ మహిళకు కేటాయించడం అభినందనీయమని బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, పుష్పారెడ్డి, కర్క పెంటయ్య, రాజేందర్, శివచౌదరి, అరుణ్, మధురి రాము తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే.. మానసిక ప్రశాంతత

– జెడ్పిటిసి మోహన్ నాయక్, ఎంపీటీసీ సునీత శ్రీనివాస్ నాయక్

– అంజమ్మ తండాలో భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు



**రాజాపూర్.మార్చి 24 (ప్రజాజ్యోతి):-** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జెడ్పిటిసి సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు విస్లావత్ సునీత శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీలో గల అంజమ్మ గడ్డ తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో పలు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అప్పుడే వారికి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు అంజమ్మ గడ్డ తండాలో ఇంటింటికి తిరుగుతూ ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో హెూమ కార్యక్రమాలు, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ గడ్డ తండా తోపాటు పరిసర ప్రాంత తండాల గిరిజన మహిళలు, గిరిజన యువకులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌డి గ్రామర్ హైస్కూల్లో ఘనంగా ప్రతిబింబ్ వేడుకలు

– పలువురిని ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు




**కూకట్‌పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్, ఎస్ ఎస్ డి కిడ్స్ అండ్ క్రేయాన్స్ సీబీఎస్ఈ స్కూల్ లో ప్రతిబింబ్ వేడుకలు అట్టహాసంగా ఆదివారం నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు, ఫౌండర్ సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి స్కిట్స్ ఎక్స్పీడ్ ఇంగ్లీష్ కాన్సెప్ట్ మరియు డాన్స్ ప్రోగ్రామ్స్ లో విద్యార్థులు పాల్గొన్నారు. స్టేజ్ ఫియర్, బాడీ లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్ వారి సబ్జెక్టుల్లో నుండి టాపిక్స్ తీసికుని స్పీకింగ్ అండ్ డాన్స్ జోడించి వినూత్న ప్రదర్శనలు ఇచ్చారు. వాటర్ సైకిల్ ఫైవ్ ఎలిమెంట్స్, ఎలక్ట్రో మ్యాగ్నటిజం, జంక్ ఫుడ్ వర్సెస్ హెల్తీ ఫుడ్, మాక్ పార్లమెంట్ వంటి థీమ్స్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి స్కిట్స్, ఎక్స్పీడ్ ఇంగ్లీష్ కాన్సెప్ట్ స్కిట్స్, మరియు డాన్స్ ప్రోగ్రామ్స్ చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తేజస్విని సురభి, ఇంచార్జెస్, స్టాఫ్ మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

## హోలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి

– రాజాపూర్ ఎస్సై కె రవి



**రాజాపూర్ మార్చి 24 (ప్రజాజ్యోతి):–** రాజాపూర్ మండలంలోని ప్రజలు యువకులు హోలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపుకోవాలని సోమవారం జరుపుకునే హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు హోలీ పండుగ జరుపుకోవాలని ఎస్సై రవి అన్నారు. ప్రజలు హోలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలే మా బలం..
## మా బలగం.. జీవితాంతం ప్రజాసేవకే అంకితం..

– చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి – డాక్టర్ రంజిత్ రెడ్డి, చల్లా నరసింహారెడ్డి
– పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..
– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్




**కూకట్‌పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేమా బలం మా బలగమని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి, చల్లా నరసింహారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు హనీఫ్, హమీద్, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్, ఎండి యాకూబ్, నాగేష్, ఎం.శ్రీనివాస్, కే.ప్రశాంత్,సిహెచ్ రణధీర్, గౌతమ్, అరుణ్ కుమార్, వంశీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిళలు శ్రావణి, పార్వతి, కవిత తదితరులు పార్టీలో చేరారు. ఈ మేరకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేసిందని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, నియోజకవర్గం అభివృద్దే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతామని అన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

– ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్త




**హైదరాబాద్, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్త అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా నవ భారతి నిర్మాణం ఫౌండేషన్, స్వప్న హాస్పిటల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రముఖ గైనకాలజిస్ట్, స్వప్న హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఎం.స్వప్న కుమారి, స్వప్న కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ శతాబ్ది వర్మ, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు శ్రీరిషి, కో–ఆర్డినేటర్లు ఎన్.శిరీష, ఉదయ రంజని, స్మిత, సౌమ్య, పలు విద్యార్థినిలు ప్ల కార్డులు చేతబట్టి భారీ ర్యాలీలో క్షయ వ్యాధి నిర్మూలన తీసుకోనున్న జాగ్రత్తలపై నినాదాలతో ప్రజలను అవగాహన పరిచారు.

## శేర్లింగంపల్లి అసెంబ్లీ
## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనూతన కమిటీ నియామకం

– గౌరవ అధ్యక్షులుగా టి కృష్ణ, అధ్యక్షునిగా నల్ల సంజీవరెడ్డి నియామకం



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా టి.కృష్ణ, అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డి లు నియమకమయ్యారు. శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో ఆదివారం చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ కి, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి, కృష్ణ మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

## ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్
## ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ ప్రధాన రహదారిలోని ఫేస్ వన్ బస్ స్టాప్ లో కమిటీ సభ్యులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో బాటసారులకు మంచి నీటిని అందిస్తూ దాహార్తిని తీర్చాలని లక్ష్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు . కార్యక్రమంలో అవోప మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కట్టా రవికుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సభ్యుల గురు ప్రసాద్, సతీష్ ,సాయి రాఘవేంద్ర, అనిల్ కుమార్, జై కుమార్ గుప్త, దారం వెంకటేశం, నాగేష్ ,సురేష్ కుమార్, హరి ప్రసాద్ ,ఎర్రం ప్రవీణ్ ,అడ్వకేట్ సురేష్, నవీన్, లక్ష్మీకాంత్ , కృష్ణ కిషోర్ , వేణుగోపాల్, వెంకటేశ్వర్లు ,శ్రీనివాస్ ,నీల సంతోష్ ,పవన్ తదితరులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించడంతో పాటుగా కార్యక్రమంలో పాల్గొన్నారు.